# ఆంధ్రప్రదేశ్ రాజధాని ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ(ఏపీ సీఆర్డీఏ)

**<u>కమిషనర్ వారి కార్యాలయము, లెనిన్ సెంటర్, గవర్నరుపేట, విజయవాడ- 520002.</u>**

**<u>ప్రచురణార్థము</u>**

**<u>తేదీ: 06.12.2024</u>**

## రిటర్నబుల్ ప్లాట్ల రిజిస్ట్రేషన్లపై పటిష్ట చర్యలు తీసుకోండి

**<u>* అధికారులకు ఏపీ సీఆర్డీఏ అదనపు కమిషనర్ శ్రీ జి.సూర్యసాయి ప్రవీణ్ చంద్ ఐఏఎస్ ఆదేశం</u>**

రాజధాని నిర్మాణం కోసం తమ భూములను ఏపీ సీఆర్డీఏకు ఇచ్చిన రైతులకు ఈ - లాటరీ ద్వారా అందించిన రిటర్నబుల్ ప్లాట్ల రిజిస్ట్రేషన్లను అధికారులు త్వరితగతిన పూర్తిచేయాలని ఏపీ సీఆర్డీఏ అదనపు కమిషనర్ శ్రీ జి.సూర్యసాయి ప్రవీణ్ చంద్ ఐఏఎస్ వారు అధికారులను ఆదేశించారు. శుక్రవారం తుళ్లూరు సీఆర్డీఏ ప్రాంతీయ కార్యాలయంలో జరిగిన గ్రీవెన్స్ డేలో రాజధాని రైతులు పాల్గొని వారి సమస్యలను అదనపు కమిషనర్ వారికి విన్నవించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన అదనపు కమిషనర్ వారు మాట్లాడుతూ తహసీల్దార్/ఉపతహసీల్దార్, సబ్ రిజిస్ట్రార్ అధికారులు రైతులకు అందుబాటులో ఉండి రిజిస్ట్రేషన్ల ప్రక్రియను వేగంతంగా పూర్తిచేసేందుకు కాంపిటెంట్ అథారిటీలు సమన్వయపరచాలని ఆదేశించారు. అదేవిధంగా కేటగిరీ - 5, 6 అసైన్డ్ భూముల రైతులకు కేటాయించిన తిరిగి ఇచ్చు నివాస మరియు వాణిజ్య ప్లాట్లు రిజిస్ట్రేషన్లు సైతం త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు.

ఏపీ సీఆర్డీఏలోని వివిధ విభాగాల అధికారులు గ్రీవెన్స్ డేకు హాజరై అదనపు కమిషనర్ వారికి వచ్చిన సమస్యలలో అధిక శాతం అక్కడికక్కడే పరిపాలష్కార మార్గం చూపారు. తక్కినవి వెంటనే పరిష్కరించాలని అదనపు కమిషనర్ వారు సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీచేశారు. సమస్యలు పరిష్కరించటంలో అలసత్వం వద్దని సూచించారు. ప్రతి శుక్రవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు జరిగే గ్రీవెన్స్ డేను రైతులు వినియోగించుకోవాలని ఆయన కోరారు.

### <u>గ్రీవెన్స్ డేలో వచ్చిన సమస్యలు ఇవి:</u>

**1. అమరావతిలో భూమి వ్యవహారాలు = 45**

**2. సామాజిక అభివృద్ధి = 1**

**3. అమరావతి స్మార్ట్ సిటీ = 1**

**4. ఇస్ప్రా -1  = 1**

**5. భూముల సర్వే -2**

**ఈ గ్రీవెన్స్ డేలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు కె.స్వర్ణమేరి, బి.సాయి శ్రీనివాస్ నాయక్, జి.భీమారావు, జి.రవీందర్, ఎ.జి.చిన్నికృష్ణ, పి.పద్మావతి, కె.ఎస్.భాగ్యరేఖ, డి.హుస్సేన్ సాహెబ్, ల్యాండ్ సర్వే అసిస్టెంట్ డైరెక్టర్ జి.పి.రామకృష్ణన్, డీసీడీవో బొర్రా శ్రీనివాసరావు, తహసీల్దార్లు ఇతర అధికారులు పాల్గొన్నారు.**

**---*---**